TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 221 | గురువారం 17-04-2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# భూభారతి రూల్స్ రిలీజ్..

# భూధార్ కార్డ్స్,

## పట్టాదారు పాస్ బుక్ జారీ ఇలా..

- భూమి రికార్డుల్లో మార్పులు చేయకుండా ప్రస్తుత సమస్యల పరిష్కారం
- భూసంబంధిత సమస్యల పరిష్కారానికి స్పష్టమైన గైడ్‌లైన్స్ విడుదల.
- రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ విడుదల చేసిన



భూరికార్డుల్లో ఎలాంటి మార్పులు చేయకుండా, ప్రస్తుతమున్న సమస్యలను పరిష్కరించడంపైనే దృష్టి కేంద్రీకరిస్తూ భూభారతి రూల్స్‌ను ప్రభుత్వం రిలీజ్ చేసింది. భూసమస్యలకు ఎక్కడ? ఎలా? ఏ స్థాయిలో పరిష్కారం చూపించాలో గైడ్‌లైన్స్‌లో స్పష్టంగా పేర్కొన్నది. ఈ మేరకు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ భూభారతి అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను మంగళవారం విడుదల చేశారు.

### ఇతర మ్యుటేషన్‌లు

కోర్టు ఆర్డర్, లోక్ అదాలత్ అవార్డు, రెవెన్యూ కోర్టు ఆర్డర్, ప్రభుత్వ అసైన్‌మెంట్, భూదాన్, ఇనామ్ రద్దు, ప్రొటెక్టెడ్ టెనెంట్ సర్టిఫికేట్, ల్యాండ్ అక్విజిషన్ కాంపెన్సేషన్ వంటి ఇతర మార్గాల ద్వారా హక్కులు పొందినవారు ఆర్‌డీవోకు దరఖాస్తు చేయవచ్చు. ఆధారాలతో అఫిడవిట్, సర్వే మ్యాప్ (కమిషనర్ నోటిఫై చేసిన తేదీ నుంచి) సమర్పించాలి.

ఆర్‌డీవో నోటీసు జారీ చేసి, 7 రోజుల్లో ఆధారాలు స్వీకరిస్తారు. విచారణ తర్వాత 30 రోజుల్లో స్పీకింగ్ ఆర్డర్ జారీ చేస్తారు.

మ్యుటేషన్ ఆమోదమైతే, రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో మార్పులు చేసి పాస్‌బుక్ జారీ చేస్తారు.

### భూధార్ కార్డు

రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఎంట్రీ ఉన్నవారికి వివాదాలు లేనట్లు నిర్ధారిస్తే తహసీల్దార్ తాత్కాలిక భూధార్ కార్డు జారీ చేస్తారు. కమిషనర్ నోటిఫై చేసిన తేదీ నుంచి లైసెన్స్‌డ్ సర్వేయర్ లాంగిట్యూడ్, లాటిట్యూడ్‌లతో భూమి సరిహద్దులను ఖరారు చేస్తారు. ప్రభుత్వ సర్వేయర్ దీన్ని ధ్రువీకరిస్తే, భూమికి యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ (భూధార్) ఇస్తారు. ఆ తర్వాత పర్మనెంట్ భూధార్ కార్డు జారీ చేస్తారు.

### పట్టాదార్ పాస్‌బుక్ జారీ

పాస్‌బుక్ కోసం భూభారతి పోర్టల్‌లో తహసీల్దార్‌కు దరఖాస్తు చేయవచ్చు. తహసీల్దార్ రికార్డ్ ఆఫ్ రైట్స్‌ను పరిశీలించి, ధ్రువీకరణ తర్వాత పాస్‌బుక్ జారీ చేస్తారు.

తహసీల్దార్ స్వయంగా కూడా రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో ఉన్నవారికి పాస్‌బుక్‌లు జారీ చేయవచ్చు.

పాస్‌బుక్‌లో తప్పులు ఉంటే, దరఖాస్తు చేసుకోవచ్చు. తహసీల్దార్ రికార్డులతో సరిపోల్చి సవరణలు చేస్తారు.

### సర్టిఫైడ్ కాపీలు

రికార్డ్ ఆఫ్ రైట్స్, ఇతర పబ్లిక్ డాక్యుమెంట్ల సర్టిఫైడ్ కాపీల కోసం భూభారతి పోర్టల్‌లో దరఖాస్తు చేయవచ్చు.

తహసీల్దార్ డిజిటల్ సంతకంతో కాపీలను జారీ చేస్తారు. ఇవి ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ -2023, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం- 2000 ప్రకారం చెల్లుతాయి.

# తెలంగాణలో

## ఈదురుగాలులతో వానలు..

### 15 జిల్లాలకు అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



2లో

## స్కూల్‌లో విష ప్రయోగం..
## విద్యార్థులకు తప్పిన పెనుముప్పు

- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురిలోని పాఠశాలలో విష ప్రయోగం జరిగింది. సిబ్బంది అప్రమత్తతతో 30 మంది విద్యార్థులకు పెను ముప్పు తప్పింది.



2లో

## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు
## తీర్పును ఆహ్వానించిన కేటీఆర్

హైదరాబాద్ : కంచ గచ్చిబౌలి భూములపైన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానించారు. సుప్రీం కోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ పార్టీ హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతుందని కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అందరూ స్వాగతించాలని కోరారు.



2లో

## కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
## కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు : హరీశ్‌రావు

- కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్వాగతించారు
- కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన, చేయబోతున్న పర్యావరణ విధ్వంసం ఎంత భయంకరమైందో సుప్రీం కోర్టులో జరిగిన వాదనల వల్ల ప్రపంచానికి తేటతెల్లమైంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

2లో



## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..
## సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



2లో

## వక్ఫ్ చట్టం పిటిషన్లపై
## సుప్రీంలో విచారణ



2లో

## అలాంటి వార్తలు నమ్మకండి..

సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోం: ఢిల్లీ మంత్రి



2లో

# సంపాదకీయం

## చోక్సీ కథ కంచికేనా!

ప్రపంచంలో మనుషుల్ని అమెరికన్ వ్యంగ్య రచయిత జార్జి ప్రెంటిస్ మూడు రకాలుగా విభజించాడు - కలవారు, లేనివారు, అప్పులు చెల్లించనివారు. కానీ ఆయన గమనించి వుండకపోవచ్చు గానీ... మన దేశంలో ఇంకోరకం ఘరానా మనుషులున్నారు- కేవలం ఎగ్గొట్టడానికే అప్పులు చేసే వారు! పైగా అందుకోసం ప్రభుత్వరంగ బ్యాంకుల్ని మాత్రమే ఎంచుకునేవారు!! ఆ బాపతు మోసగాళ్లలో అగ్రభాగానవున్న మెహుల్ చోక్సీ ఏడేళ్ల తర్వాత బెల్జియంలో పట్టుబడ్డాడు. ఆయనగారు దొరకడం ఇది మొదటిసారేమీ కాదు. 2021 మే నెలలో వెస్టిండీస్‌కు దగ్గర్లో కరీబియన్ సముద్ర ప్రాంత ద్వీప దేశమైన యాంటీగాలో మన సీబీఐ బృందం అరెస్టు చేసింది. అప్పటికే చోక్సీ ఆ దేశ పౌరసత్వం తీసుకోవటం, యాంటీగాతో మనకు నేరస్తుల మార్పిడి ఒప్పందం లేకపోవటం పర్యవ సానంగా విడుదల చేయక తప్పలేదు. తనకొచ్చిన ప్రాణాంతక వ్యాధికి చికిత్స కోసం బెల్జియం రావటంవల్లా, ఆ దేశంతో మనకు నేరస్తుల మార్పిడి ఒప్పందం ఉండటంవల్లా ఎట్టకేలకు అరెస్టయ్యాడు. మన బ్యాంకులు సాధారణ రైతులు, మధ్యతరగతి ప్రజానీకం అప్పుకోసం వస్తే సవాలక్ష యక్ష ప్రశ్నలతో వేధిస్తాయి. అనుమానాస్పద వ్యక్తుల్ని చూసినట్టు చూస్తాయి. కానీ మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ, విజయ్ మాల్యావంటి మోసగాళ్లకు రెడ్‌కార్పెట్ పరుస్తాయి. అడిగిందే తడవు ఉన్నదంతా ఊడ్చిపెట్టి ఇవ్వడానికి సిద్ధపడిపోతాయి. మెహుల్ చోక్సీ, నీరవ్ మోదీ ఇద్దరూ బంధువులు మాత్రమే కాదు... జంట కేటుగాళ్లు. వీరిద్దరూ ఎంత లాఘవంగా పంజాబ్ నేషనల్ బ్యాంకును దోచారంటే- 2011లో మోసాలు మొదలెడితే దాన్ని ఆనవాలు కట్టడం 2018 వరకూ బ్యాంకు సిబ్బందికి సాధ్యమే కాలేదు. ఇది బ్యాంకుల చేతగానితనం అనుకోవాలా, ఉన్నతస్థాయిలో పనిచేసే వారి చేతివాటం అనుకోవాలా? లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్‌ఓయూ)ల్ని బ్యాంకునుంచి అపహరించి రూ. 13,500 కోట్లు కొట్టేశారంటే బ్యాంకు ఉన్నతాధికారగణం నిద్రపోయినట్టా, నిద్ర నటించినట్టా? ఈ ఎల్‌ఓయూలతో ఇద్దరూ విదేశీ ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకులనుంచి వేల కోట్ల రూపాయలు కొట్టేశారు. ఎల్‌ఓయూలను ఆమోదించేముందు వాటిని జారీచేసిన ప్రధాన బ్యాంకును సంప్రదించటం తప్పనిసరి. అదేం జరగలేదు సరిగదా బ్యాంకు అంతర్గత ఆడిట్‌లో సైతం ఇది లెక్కకు రాకుండా చూసుకోవటం వీరిద్దరి ప్రత్యేకత! మోసం బయటపడినప్పుడు పంజాబ్ నేషనల్ బ్యాంకుకు పోయిన సొమ్మెంత అన్న స్పృహ కూడా లేదు. మొదట రూ. 11,000 కోట్లని నిర్ధారణ చేయగా, తవ్వినకొద్దీ బయటపడుతూ అది పాపం పెరిగినట్టు పెరిగి చివరకు రూ. 13,500 కోట్ల దగ్గర ఆగింది. కనీసం అప్పనంగా కొట్టేసిన డబ్బుతో 'అధికారికంగా' ఉన్న బాకీలో కాస్తయినా తీర్చుదామని వారనుకోలేదు. ఎల్‌ఓయూ ద్వారా తీసుకునే అప్పును మూణ్ణెల్లలో తీర్చేయాలి. కొనసాగించదల్చుకుంటే దానిపై వడ్డీ ఉంటుంది. కానీ అప్పిచ్చిన బ్యాంకులు కనీసం వడ్డీ వసూలుకు కూడా ప్రయత్నించలేదు.అయినా బ్యాంకులు మేల్కొన్నాయా? నిరర్థక ఆస్తుల(ఎన్‌పీఏ) చిట్టా గమనిస్తే పెద్దగా సంతోషించాల్సింది కనబడదు. 2019లో రూ. 7.3 లక్షల కోట్ల మేర ఉన్న ప్రభుత్వ బ్యాంకుల ఎన్‌పీఏలు నిరుడు రూ. 3.4 లక్షల కోట్లకు తగ్గాయి. కానీ ఇంకా మొండి బకాయిలు రూ. 3.9 లక్షల కోట్లు న్నాయి. ఎగవేతదారులకు రాజకీయ ప్రాపకం దొరకటం, అది బ్యాంకులకు సమస్యగా మారటం ఇందుకు కారణం కావొచ్చు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక తెలుగు దేశం నుంచి ఆ పంచన చేరిన ఇద్దరు నాయకులు ఎగవేతదారులే. అందులో ఒకరు కేంద్రమంత్రి పదవి కూడా వెలగబెట్టారు. ఇప్పుడు ఎమ్మెల్యే అయ్యారు. మరొకరు ఎంపీ. నిజంగా బ్యాంకులు తమ బకాయిలు రాబట్టుకోవటానికి ప్రయత్నించినా పెద్దగా ఫలితం వుండదు.చోక్సీ సంగతే తీసు కుంటే పరారయ్యాక అతగాడి దుకాణాన్ని సీజ్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అక్కడ రూ. 5,000 కోట్ల కిమ్మత్తు చేసే వజ్రాలున్నాయని ప్రకటించింది. తీరా వాటిని

## అలాంటి వార్తలు నమ్మకండి..

### సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోం: ఢిల్లీ మంత్రి

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ లో సీఎన్‌జీ ఆటో రిక్షాల ను ఎలక్ట్రిక్ వాహనాలతో భర్తీ చేయనున్నారనే వార్తలపై ఢిల్లీ రవాణా శాఖ మంత్రి పంకజ్ కుమార్ సింగ్ స్పందించారు. సీఎన్‌జీతో నడిచే ఆటోరిక్షాలపై నిషేధం విధిస్తామన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు.పౌరులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించే దిశగా ఢిల్లీ ప్రభుత్వం పనిచేస్తోందని.. సీఎన్‌జీ ఆటోలపై నిషేధం విధించబోమని మంత్రి తెలిపారు. ఇలాంటి వార్తలు పూర్తిగా సత్యదూరమని పేర్కొన్నారు. ఢిల్లీలో ఎలాంటి ఆటోరిక్షాలను తాము నిలిపివేయబోమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో కొత్త ఎలక్ట్రిక్ వాహన విధానం ముసాయిదా దశలో ఉంది. ఈ నేపథ్యంలో త్వరలో సీఎన్‌జీ ఆటోలపై బ్యాన్ విధిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దీంతో వీటిపై రవాణా శాఖ మంత్రి స్పందించాల్సి వచ్చింది. ఇవన్నీ ఊహాగానాలేనని.. అలాంటి కథనాలను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు.

కెనడా, అమెరికా,యూకేకు తగ్గిన భారతీయ విద్యార్థులు.. ఎందుకంటే..?

త్వరలో తీసుకురానున్న ఈవీ పాలసీ పై ఢిల్లీ మంత్రివర్గం మంగళవారం సుదీర్ఘంగా చర్చించింది. కొత్త పాలసీ ఖరారయ్యేవరకూ పాత విధానాలు అమలులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.

## వక్ఫ్ చట్టం పిటిషన్లపై సుప్రీంలో విచారణ

మొదటిపేజీ తరువాయి

వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది.

పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు లో బుధవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది.

చెట్లు కొట్టేసే ముందు 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారా? లేదా? స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. అనుమతులతోనే ఆ భూముల్లో జామాయిల్ తరహా చెట్లు, పొదలను తొలగించినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ తెలిపారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని.. దాని ప్రకారం ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ చెప్పారు. అనుమతులు తీసుకోకుండా చెట్లు కొట్టివేసినట్లు తేలితే సీఎస్ సహా సంబంధిత అధికారులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. 1996 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించినా చూస్తూ ఊరుకోబోమన్నారు.

రూ.10వేల కోట్లకు మార్టిగేజ్ చేశారని సీఈసీ నివేదికలో చెప్పిందని అమికస్ క్యూరీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములను మార్టిగేజ్ చేశారా.. అమ్ముకున్నారా? అనేది తమకు అనవసరమని జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. చెట్లు కొట్టివేసే ముందు అనుమతి ఉందా? లేదా? అనేది మాత్రమే ముఖ్యమని చెప్పారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి.. ఆ తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి తదితర వివరాలను అభిషేక్ మను సింఘ్వీ వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఈ వ్యవహారంపై స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశించింది. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేసింది.

## తెలంగాణలో ఈదురుగాలులతో వానలు..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో మరో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందని చెప్పింది. బుధవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు పడుతాయని తెలిపింది.

గురువారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. శు క్రవారం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

## కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు : హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

బాధ్యత గల ప్రభుత్వం, కావాలనే సెలవు దినాల్లో బుల్‌డోజర్లతో విధ్వంసానికి పాల్పడటంపై సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి చెంపపెట్టు. విధ్వంసం చేసిన వంద ఎకరాలను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని నిలదీయడం ఆహ్వానించదగ్గ పరిణామం. కంచె గచ్చిబౌలి భూములను, పర్యావరణాన్ని కబళించాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టుతో కళ్లు తెరిపించింది అని హరీశ్‌రావు తెలిపారు.

అధికారం ఉంది కదా అని ఇష్టారీతిగా వ్యవహరిస్తే సభ్య సమాజం, న్యాయ వ్యవస్థ చూస్తూ ఊరుకోవని.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ముందుకు వస్తాయని గతంలోనూ అనేక సార్లు నిరూపనైంది. ఈరోజు కూడా అదే జరిగింది. విధ్వంసమే విధానంగా సాగుతున్నది రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన.. నాడు హైడ్రా పేరుతో ఇండ్లు కూల్చి అరాచకం. నేడు బుల్‌డోజర్లతో పర్యావరణ హననం. మాకు న్యాయస్థానాల మీద ఎంతో గౌరవం ఉంది. అందుకే బాధ్యతగా బిఆర్‌ఎస్ పార్టీ తరుపున సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి నివేదిక ఇచ్చాం. ఆధారాలతో సహా వాస్తవాలు వివరించాం. వృక్షో రక్షతి రక్షిత అని పెద్దలంటే, వృక్షో భక్షతి అన్నట్లుగా తయారైన రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలందరూ ఏకం కావాలి అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## స్కూల్‌లో విష ప్రయోగం.. విద్యార్థులకు తప్పిన పెనుముప్పు

మొదటిపేజీ తరువాయి

ఇచ్చోడ: స్కూల్‌లో విష ప్రయోగం జరిగింది. విద్యార్థులు తాగే నీటి ట్యాంకులో దుండగులు పురుగుల మందు కలిపారు. మధ్యాహ్న భోజన సామగ్రిపై కూడా చల్లారు. సిబ్బంది అప్రమత్తతతో స్కూల్‌లోని 30 మంది విద్యార్థులకు పెను ముప్పు తప్పింది. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ధర్మపురిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం, ఆదివారం సెలవులు రావడంతో సిబ్బంది పాఠశాలలో వంట గదికి తాళం వేసి వెళ్లారు. సోమవారం ఉదయం వంట చేసేందుకు పాత్రలు కడిగే సమయంలో చెడు వాసన, నురగలు వచ్చాయి. అప్రమత్తమైన సిబ్బంది చుట్టూ చూడగా పురుగుల మందు డబ్బా కనిపించింది. తాగు నీటి ట్యాంకులోనూ దాన్ని కలిపినట్లు వారు గుర్తించారు. విద్యార్థులను తాగునీటి కుళాయిల వైపు వెళ్లకుండా చూశారు. మధ్యాహ్న భోజనం వండలేదు. ఈ ఘటనపై పాఠశాల హెచ్‌ఎం ప్రతిభ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై తిరుపతి నీటి నమూనాలను సేకరించారు. ధర్మపురికి చెందిన ఒక వ్యక్తికి దీనితో సంబంధం ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. విషప్రయోగం ఘటనపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానించిన కేటీఆర్



మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయం. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇది. సుప్రీం కోర్టు ఉత్తర్వులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతం ఇస్తాయని కేటీఆర్ తెలిపారు.

గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల కృతజ్ఞతలు తెలిపారు కేటీఆర్.

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా బీఆర్‌ఎస్ పార్టీ స్వాగతిస్తున్నది. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ ప్రభుత్వ వ్యవహారంలో.. ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ మా పార్టీ వాదనను బలపరుస్తున్నది. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను కేటీఆర్ పునరుద్ఘాటించారు.

అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని కేటీఆర్ విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి, పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం

## అమిత్ షాను ప్రధాని మోదీ నియంత్రించాలి: మమత



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టం-2025కి వ్యతిరేకంగా బెంగాల్‌లో జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారడంలో ఆయన హస్తం ఉందని ఆరోపించారు. ఇది ఒక పద్ధతి ప్రకారం జరిగిన హింస అని.. ఇందుకోసం అమిత్ షా, బీఎస్‌ఎఫ్ (%దీూఖీ%) కలిసి కుట్రపూరితంగా బంగ్లాదేశీయులను రాష్ట్రంలోని వదిలారని వ్యాఖ్యానించారు. దర్యాప్తు సంస్థలను అస్త్రంగా చేసుకుని ప్రతిపక్ష నేతలను భయపెట్టాలని ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. సొంత రాజకీయ అజెండాను నెరవేర్చుకోవడానికి దేశానికి హాని చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రధాని నరేంద్ర మోదీ.. అమిత్‌షాను నియంత్రించాలని అన్నారు.

ముర్షిదాబాద్ అల్లర్ల వెనుక సరిహద్దు అవతల నుంచి వచ్చిన వ్యక్తుల పాత్ర ఉందని నిఘా వర్గాలు తమకు తెలిపాయని మమత పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల్లోని ఘర్షణలకు సంబంధించిన దృశ్యాలను బెంగాల్‌లో జరుగుతున్నట్లు చెబుతూ సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దీదీ ఆరోపించారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తమ పార్టీ ముందంజలో ఉందని అన్నారు. ఈ విషయంపై ప్రజలు శాంతియుత నిరసనలు చేపట్టాలని కోరారు. వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయొద్దని ప్రధానిని కోరారు. హింసాకాండలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల నష్ట పరిహారం ఇస్తామని మమత ఈ సందర్భంగా ప్రకటించారు. ఘర్షణల్లో బీఎస్‌ఎఫ్ పాత్రపై దర్యాప్తు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

వక్ఫ్ చట్టానికి మద్దతుగా సుప్రీంకు 6 భాజపా పాలిత రాష్ట్రాలు

వక్ఫ్ (సవరణ) చట్టానికి (%ఔనట ూాఏ%) వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హూగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసం చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా నిరసన కారులను పోలీసులు అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా.. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాల్ చేస్తూ ఇప్పటికే పదుల సంఖ్యలో పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది.

# అప్పుల భారం ఉన్నా..వాగ్దానాలను అమలు చేస్తున్నాం

**- కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 16 :** గత ప్రభుత్వ అసంబద్ధ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆక్షేపించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తోందని అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని లబ్ధిదారులకు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో మంత్రి చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి రాష్ట్రాన్ని 64 సంవత్సరాల పాటు పాలించిన 21 మంది ముఖ్యమంత్రులు 64 వేల కోట్ల రూపాయల అప్పులు చేస్తే, గత ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల వ్యవధిలోనే 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని దుయ్యబట్టారు. అయినా కూడా ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల సాగు భూమి, నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయల పెన్షన్ వంటి హామీలను గత ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ. 8 లక్షల అప్పులపై ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ నెల వడ్డీ రూపంలోనే 6 వేల కోట్లు, సంవత్సరానికి 70 వేల కోట్ల రూపాయలు కట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. అప్పుల భారం వల్లనే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇప్పటికిప్పుడు తులం బంగారం అందించలేని పరిస్థితి ఉందని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మిగితా అన్ని హామీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రూ. 500 సబ్సిడీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంపు, సన్న ధాన్యానికి రూ. 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి అనేక అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం తమ ప్రభుత్వ నిబద్ధత, ప్రజాపాలనకు నిదర్శనమని గుర్తు చేశారు. ధరణి వల్ల ఇబ్బందులు పడ్డ రైతులకు భూభారతి చట్టాన్ని తెచ్చి సాంత్వన చేకూరుస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ, రైతులకు రెండు లక్షల రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేశామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తమ ప్రభుత్వం, రానున్న రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయనుందని తెలిపారు. కాగా, షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు సంబంధిత ధృవీకరణ పత్రాలు జతచేస్తూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు వారికి చెక్కులు అందేలా ఏర్పాట్లు చేశామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. ఎవరు కూడా కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వారి ఫోన్ కు చెక్కు మంజూరీ సమాచారం అందుతుందని సూచించారు.కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఆర్మూర్ నియోజకవర్గంలోని 459 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున 4.59 కోట్ల రూపాయల విలువ చేసే చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉండడం వల్ల చెక్కుల పంపిణీలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా కౌంటర్లను నెలకొల్పి లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్ సత్యనారాయణ, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన :-

జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆర్మూర్ పట్టణంలోని గూండ్ల చెరువు వద్ద రూ. 3 కోట్లతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ లు స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడితే తల్లిదండ్రులకు

**లేదా వాహన యజమానికి మూడేళ్ల జైలు**
**- రూ.25 వేల జరిమానా**
**- సీపీ సాయిచైతన్య వెల్లడి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్16 :** పోలీసు కమిషనరేట్ పరిధిలో ఇక నుంచి ప్రతి రోజూ 'మైనర్ స్పెషల్ డ్రైవ్' నిర్వహించనున్నట్లు సీపీ పోతరాజు సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మైనర్లు వాహనాలు నడుతూ పట్టుబడితే, పోలీసులే వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి జరినామా వేసేవారని, మైనర్ డ్రైవింగ్ ను అరికట్టేందుకు,ఇక నుంచి కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మైనర్లు వాహనాలు నడపడం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇకముందు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారి తల్లిదండ్రులకు లేదా వాహన యజమానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 25వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. వాహనం నడుపుతూ పట్టుబడిన మైనర్ తనకు 25 ఏళ్లు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందేందుకు అర్హుడు కాదని, వాహనం రిజిస్ట్రేషన్ ను సంవత్సరం వరకు రద్దు చేస్తామని స్పష్టం చేశారు.

## సిల్వర్ మెడల్ సాధించిన మహిళ సిబ్బంది అభినందించిన పోలీస్ కమిషనర్




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్16 :** 18వ ఆల్ ఇండియా పోలీస్ షూటింగ్ ( స్పోర్ట్స్ ) ఛాంపియన్ షిప్ - 2024 జాతీయస్థాయిలో రైఫిల్ విభాగం లో సిల్వర్ మెడల్ సాధించిన మహిళా సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు. మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడలు మార్చి 24 నుండి 29 వరకు నిర్వహించారు. రైఫిల్ క్రీడల యందు తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించిన నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ నుండి కానిస్టేబుల్ మాధవి పాల్గొన్నారు. ఈ క్రీడలలో మాధవికి సిల్వర్ మెడల్ సాధించడంతో సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రంను సీపీ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం పేరు నిలబెట్టడం ఎంతో సంతోషకరమైందని, ఇదేవిధంగా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ స్థాయిలో కూడా ప్రాతినిధ్యం వహించి ఎన్నో మెడల్స్ సాధించి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్క సిబ్బంది ఇదే స్ఫూర్తితో రానించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్ ( అడ్మిన్), తిరుపతి ( వెల్ఫేర్ ) తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పారమర్శించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్




**మెట్ పల్లి (మన వెలుగు) ఏప్రిల్ 16 :** కొంతమంది చిన్నారులు అస్వస్థతకు గురైన విద్యార్థులను వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రత్తల గురించి వివరించారు. వీలైనంత ఎక్కువగా మంచినీటిని తాగాలని సూచించారు. అనంతరం హాస్పిటల్ ను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కోరుట్ల పట్టణ ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు షైక్ అమీర్,కోరుట్ల పట్టణ మైనర్టీ ప్రధాన కార్యదర్శి యండి ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకు మెమోరాండం సమర్పించిన బిసి సంక్షేమ సంఘం నాయకులు



**జగిత్యాల (మన వెలుగు) ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితను కలిసి మెమోరాండం సమర్పించిన జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి ల జనాభా ను తగ్గించి కులగణన చేపట్టారు. గతంలో బిసిలు 58 శాతం ఉంటే ప్రస్తుతం సర్వేలో 46 శాతం చూపించి బిసిల జనాభాను తగ్గించారు. కులగణనలో బిసిల జనాభాను ఎందుకు తక్కువ చేసి చూపించారు? గత సమగ్ర కుటుంబ సర్వేలో లెక్కలతో పోలిస్తే ఇప్పుడు బిసిల జనాభా ఎందుకు తగ్గింది? తెలంగాణలో 3.32 కోట్ల ఓటర్లు ఉన్నారు. వీరే కాకుండా 62 లక్షల మంది 1 వ తరగతి నుండి 17 ఏండ్ల వయస్సు వారు ఉన్నారు. వీరందరు కలిపి 4,33,29,722 మంది ఉన్నారు. కానీ కులగణన సర్వేలో తక్కువగా చూపించారు. కావున సర్వే జరగని ప్రాంతాల్లో తిరిగి రీసర్వే జరిపించాలని బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా బిసిలు ఉన్నారు. తమిళనాడు తరహాలో కేంద్రాన్ని ఒప్పించి బిసి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి దానికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి. కామారెడ్డి లో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బిసిలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, బిసి లకు బిసి ఫెడరేషన్లు, బిసి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి బిసిలకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించి అంతరించిపోతున్న బిసి కులవృత్తులను ఆదుకోవాలి. కేంద్రంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలి. దేశంలోని ప్రతి సామాజిక వర్గాల వారికి వారి వారి జనాభా అణుగుణంగా విద్య, ఉద్యోగం రాజకీయ రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించాలి. 76 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, వాటా ఎందుకు ఇవ్వడం లేదు. బిసిలకు అన్ని రంగాలలో జనాభా దామాషా ప్రకారం హక్కులను కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. 1. కేంద్రంలో బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. 2. బిసిలకు స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బిసి కి సబ్సిడీతో కూడిన రుణాలను అందజేయాలి. 3. రాష్ట్రంలో, కేంద్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. 4. బిసిలకు ఇస్తున్న హామీలను చట్టబద్ధత కల్పించాలి. 5. బిసి కులవృత్తులకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలి. 6. బిసి లో జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికుబుకు రైలుకు 172 ఏళ్లు.. మూడు ఇంజిన్లతో తొలిరైలు!



1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి ఠాణెకు ప్రయాణంతో సేవలు మొదలుపెట్టిన భారతీయ రైల్వే 172 ఏళ్లు పూర్తి చేసుకుంది.

: దేశంలో నిత్యం కోట్లాది మంది ప్రయాణికులకు సేవలందిస్తోన్న భారతీయ రైల్వే కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టింది. 1853 ఏప్రిల్ 16న ముంబయి నుంచి ఠాణెకు మొదలైన ఈ రైలు దేశంలో తొలిసారి ప్యాసింజర్ రైలుగా చరిత్రలో నిలిచిపోయింది. నేటితో 172 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో వీటి ప్రారంభం గురించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తొలిరైలు మూడు ఇంజిన్లతో బయలుదేరిన విషయాన్ని గుర్తుచేశారు.

### భాషకు మతం లేదు.. పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

"172 సంవత్సరాల క్రితం, 1853 ఏప్రిల్ 16న మూడు ఇంజిన్లతో కూడిన తొలి రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. ఆ రోజు ముంబయిలో చరిత్రాత్మకమైంది. ఆ రోజు అక్కడ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. మధ్యాహ్నం 3.35గంటలకు 14 కోచ్‌లతో కూడిన రైలు ముంబయిలోని బోరిబందర్ నుంచి ఠాణెకు ప్రయాణించింది. 21 తుపాకీలతో సెల్యూట్ చేశారు. ఆహ్వానం ఉన్న 400 మంది అందులో ప్రయాణించారు. సింధ్, సుల్తాన్, సాహెబ్ పేర్లు కలిగిన మూడు ఇంజిన్లతో రైలు ప్రారంభమైంది. 34 కి.మీ దూరాన్ని 1 గంట 15నిమిషాల్లో చేరుకుంది. అప్పటి నుంచి భారతీయ రైల్వే సేవలు అందిస్తూనే ఉంది" అని రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తొలి రైలు వెళ్తున్న చిత్రంతోపాటు ఇటీవల దేశంలో నిర్మించిన మూడు అద్భుత రైల్వే వంతెనల ఫొటోలను ఆయన పోస్టు చేశారు.

## ఏడవ జాతీయ పోషణ పక్షం -2025





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్16:** ఏడవ జాతీయ పోషణ పక్షం -2025 ప్రారంబం సందర్భం గా ఐడివోసి సమావేశ మందిరములో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్దుల శాఖా జిల్లా సంక్షేమాధికారిణి యస్ కె రసూల్ బీ 8 ఏప్రిల్ -2025 నుండి 22 ఏప్రిల్-2025 వరకు పోషణ పక్షం -2025 లో చేయాల్సిన కార్యక్రమాల షెడ్యూల్ ని వివరించడం జరిగినది. ఈ కార్యక్రమములో నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ మరియు (లోకల్ బాడీస్), అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, జిల్లా ఆయుష్ కోర్డినేటర్ డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సాయగౌడ్,డిస్ట్రిక్ట్ పంచాయత్ ఆఫీసర్ ,డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, ఆర్ బి యస్ కే మెడికల్ ఆఫీసర్స్, సి డి పి వో లు సూపర్ వైజర్ లు, మరియు పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు. పోషణ పక్షం 2025 ప్రతి పాధిత నేపధ్యాలు. మొదటి 1000 రోజులపై దృష్టి. లబ్ధిదారుల మాడ్యూల్ను ప్రజాదరణ పొందించుట.సిఎంఏఎమ్,ఎస్ఎస్ఏఎమ్ మాడ్యూల్ అమలు ద్వారా పోషకాహార లోపం నివారించడం. పిలలలోల ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**గొల్లపల్లి (మన వెలుగు) ఏప్రిల్ 16 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మొసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజసుమన్ రావు, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ వరందన్, వ్యవసాయ అధికారి కరుణ, ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరా, సన్న బియ్యం పంపిణీపై ప్రత్యేక దృష్టి

**- ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక**

**- సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి**

**- జిల్లా స్థాయి సమీక్షలో మంత్రి జూపల్లి**





నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 16 :
ఇందిరమ్మ ప్రజా పాలనతో కూడిన తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలు అందేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. సన్న బియ్యం పంపిణీ,తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు తలెత్తితే సత్వరమే పరిష్కరించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం నిజామాబాద్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ప్రగతి గురించి మంత్రి దృష్టికి తెచ్చారు. వ్యవసాయం, తాగునీటి సరఫరా, మార్కెటింగ్, పౌర సరఫరాలు, హౌసింగ్, భూభారతి తదితర శాఖల అమలు తీరుపై మంత్రి సమగ్ర చర్చ జరిపారు. ప్రస్తుత వేసవిలో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. స్థానికంగా నీటి వనరులు లేని ప్రాంతాల్లో బోరుబావులు అద్దెకు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలలో, ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని సూచించారు. అధికారులు వాస్తవ నివేదికలు ఇవ్వాలని, తాము క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతామని, ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాను పక్కాగా పర్యవేక్షిస్తూ, సంబంధిత నీటి పథకాల నిర్వహణ జరుపుతున్న ఏజెన్సీలకు పక్కాగా లెక్కింపులతోనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ గ్రిడ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో వ్యక్తికి ప్రతీరోజూ కనీసం వంద లీటర్లు, పట్టణ ప్రాంతాల్లో 150 లీటర్ల చొప్పున నీటి సరఫరా జరగాలన్నారు. ఆర్మూర్ పట్టణానికి అమృత్ పథకం కింద 43 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచే పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా, రోడ్డు నిర్మాణాలు, మరమ్మతు పనులు సక్రమంగా చేపట్టకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే కాంట్రాక్టర్లను విచారణ జరిపి బ్లాక్ లిస్టులో పెట్టాలని మంత్రి జూపల్లి కలెక్టర్ కు సూచించారు. పౌర సరఫరాల శాఖ పనితీరును సమీక్షిస్తూ, జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతోందని, నిజామాబాద్ జిల్లా నుండి ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ తదితర జిల్లాలకు సన్న బియ్యం సరఫరా చేస్తుండడం అభినందనీయం అని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ, జిల్లాను ఆదర్శంగా నిలపాలని సూచించారు. కాగా, జిల్లాలో యాసంగిలో 11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా కాగా, వాటిలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేలా ప్రణాళికలు రూపొందించామని కలెక్టర్ మంత్రి దృష్టికి తెచ్చారు. మొత్తం 690 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని,ఇప్పటికే 426 కేంద్రాల ద్వారా రూ. 562 కోట్ల విలువ చేసే 2.42 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయ్యిందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం అయిన వెంటనే రైతులకు పూర్తి వివరాలతో రసీదులు అందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. తాగునీటి సరఫరా, ధాన్యం అమ్మకం వంటి అంశాలలో ప్రజలకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు ఫిర్యాదులు చేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా కృషి చేయాలని హితవు పలికారు.కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన వారినే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకూడదని, ఎక్కడైనా అవినీతి అక్రమాలకు తావిస్తే రికవరీ చేయిస్తామని మంత్రి తేల్చి చెప్పారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకునే ఆర్థిక స్థోమత లేని నిరుపేద లబ్ధిదారులకు ఐకేపీ మహిళా సంఘాల ద్వారా ఇళ్ళను నిర్మింపజేసి, ఆ తరువాత బిల్లులను మహిళా సంఘాలకు అందించేలా చొరవ చూపాలని అన్నారు. కనిష్టంగా 400 స్క్వేర్ ఫీట్లు, గరిష్టంగా 600 స్క్వేర్ ఫీట్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. సన్న బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని, రేషన్ డీలర్ల ఖాళీలను నెల రోజుల్లోపు పూర్తి స్థాయిలో భర్తీ చేయాలని, అన్ని రేషన్ దుకాణాలకు సరైన నిష్పత్తిలో కోటా కేటాయింపులు జరిగేలా చూడాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని, మండల, గ్రామ స్థాయిలో రైతులతో సదస్సుల నిర్వహణ కోసం నిర్ణీత షెడ్యూల్ ఖరారు చేసుకోవాలని సూచించారు. కుల, ఆదాయ, జనన, మరణ ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా రెండు రోజుల్లోపు వాటిని అందించాలని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ పక్షం రోజుల్లో మంజూరీలు తెలిపేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన ప్రతి కుటుంబానికి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందేలా ఇంటింటి సర్వే ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన సీపీ సాయిచైతన్య



నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 16 :
జిల్లా పర్యటనకు వచ్చిన ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును పోలీస్ కమిషనర్ సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కార్యాలయాల సముదాయంలో మంత్రిని కలిసిన సీపీ ఆయనకు పూలమొక్కను అందజేశారు.

## సమస్యలు పరిష్కారమవ్వాలి... పెండింగ్ పనులు పూర్తవ్వాలి

**- ఎంపీ డీకే అరుణ**

నారాయణపేట (మన వెలుగు) ఏప్రిల్ 16 :



రైల్వేశాఖ ఉన్నతస్థాయి రివ్యూలో అధికారులకు ఎంపీ డీకే అరుణ దిశాధిర్దేశం చేశారు, మహబూబ్ నగర్ క్యాంప్ కార్యాలయంలో రైల్వేశాఖ అధికారులతో ఎంపీ అరుణ ఉన్నత స్థాయి సమీక్ష,పార్లమెంట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే పనులు, ఆర్ఓబి,ఆర్యూబిల నిర్మాణం, పురోగతిపై రివ్యూ, ముఖ్యంగా మహబూబ్ నగర్ లో మోతినగర్, న్యూ గంజ్, టీడీ గుట్ట, వీరన్నపేట, పోలిటెక్నిక్ కాలేజీ వరకు డబ్లింగ్ పనులు, భూసేకరణ ఇబ్బందులపై చర్చ పార్లమెంట్ పరిధిలోని మహబూబ్ నగర్, దేవరకద్రలలో ఆర్ఓబి, డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ ఇబ్బందులు, మరి ముఖ్యనంగా తిమ్మసాని పల్లి, బొక్కలోనిపల్లి ప్రాంతాల్లో రైల్వే గేట్ ఇబ్బందులు,ఆర్వోబి ఏర్పాటు పై చర్చ,అటు మక్తల్ పరిధిలోని దేవరపల్లిలో రైల్వే ట్రాక్ కింద నుంచి పైప్ లైన్ ఏర్పాటు దేవరకద్రలో ఆర్వోబి మరియు కౌకుంట్ల వద్ద ఆర్యుబి, రైల్వే ట్రాక్ పరిధిలోని ఇతర సమస్యలపై కీలక చర్చలు డోకూరు ఆర్యుబి పనుల్లో జాప్యం పై ఆరా,స్థానిక ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మార్గాలపై చర్చ జరిపారు,మా దృష్టికి వచ్చిన రైల్వే సమస్యలకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతా మన్న రైల్వే శాఖ అధికారులు ఈ రివ్యూ లో పాల్గొన్న ఆర్డీవో, మున్సిపల్ కమీషనర్, రైల్వే శాఖ అధికారులు.ఈ కార్యక్రమం లో రైల్వే శాఖ అధికారులు సంజయ్ కుమార్, డి జగదీష్, ఎమ్ ఎన్ ఎస్ రాజు తోపాటు మహబూబ్‌నగర్ ఆర్డీవో ఎనుముల.నవీన్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ దిలీప్ కుమార్, ఏఈఈ రొక్కేందర్ రెడ్డి, డీఈఈ జైపాల్ రెడ్డి, ఏఈఈ శివానంద్, సర్వేయర్ పి.రాఘవేందర్ తో పాటు పలువురు రైల్వేశాఖ అధికారులు, ఇంజినీర్లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి కూతురు వివాహానికి హాజరైన ముదిరాజ్ ప్రజాప్రతినిధులు



నారాయణ పేట (మన వెలుగు) ఏప్రిల్ 16 :
వీరారం గ్రామంలో మాజీ సర్పంచ్ ఎలికిచర్ల తిరుపతి ముదిరాజ్ కూతురికి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య ముదిరాజ్,కూర దాసప్ప ముదిరాజ,లక్కపల్లె సాయిల్ ముదిరాజ్,క్యాతంపల్లి శేఖర్ ముదిరాజు,అసంపల్లి బుగ్గప్ప ముదిరాజ్,తదితరుకుల పెద్దలు పాల్గొన్నారు వెలికిచర్ల మంజుల ముదిరాజ్ కల్కిచర్ల మైబు ముదిరాజ్ వర్ణమాల ముదిరాజ్ కుల పెద్దలు తదితరు పాల్గొన్నారు.

## నాడు ఆర్టికల్ 370 రద్దుకు మద్దతిచ్చిన ఫరూక్ అబ్దుల్లా: 'రా' చీఫ్ సంచలన ఆరోపణలు



దిల్లీ: జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించే ఆర్టికల్ 370 రద్దుపై గతంలో తన స్వరం వినిపించిన నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లాపై మాజీ రా చీఫ్ ఏఎస్ దౌలత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టికల్ రద్దుకు వ్యతిరేకంగా పోరాడినా లోలోపల మాత్రం ఆయన కేంద్రానికి మద్దతుగా ఉండేవారని ఆరోపించారు. 'ద చీఫ్ మినిస్టర్ అండ్ ద స్పై' పేరుతో విడుదలైన పుస్తకంలో దౌలత్ ఈ విషయాలు వెల్లడించారు.

"బహిరంగ సభల్లో, మీడియా సమావేశాల్లో ఫరూక్ అబ్దుల్లా.. మోదీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించేవారు. కానీ, లోపల మాత్రం ఆయన కేంద్రానికి మద్దతుగా ఉండేవారు. ఎన్నోసార్లు మోదీ సర్కార్ చర్యలపై సానుకూలంగా స్పందించారు. ఆర్టికల్ 370 రద్దు ప్రతిపాదన వచ్చిన సమయంలో వ్యక్తిగతంగా ఫరూక్ అబ్దుల్లా నాతో మాట్లాడారు. ఈ బిల్లుకు మద్దతు తెలపడంలో తప్పేంటి..? దీనిపై మనమెందుకు విశ్వాసం ఉంచకూడదు..? అని అన్నారు" ఈ విషయాన్ని దౌలత్ పుస్తకంలో పేర్కొన్నారు.

### భాషకు మతం లేదు.. పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

"ఈ బిల్లు ఆమోదానికి ముందు ఫరూక్ అబ్దుల్లా ఆయన కుమారుడు ఒమర్ అబ్దుల్లా (ప్రస్తుత సీఎం) దిల్లీలోని ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. అయితే.. ఈ విషయాన్ని చివరివరకు రహస్యంగా ఉంచారు. అసలు అక్కడ ఏం జరిగిందో ఎవరికీ తెలియదు. ఆర్టికల్ 370 రద్దు బిల్లు ఆమోదం పొందిన తర్వాత కొన్ని నెలల పాటు అబ్దుల్లా బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. బయటకొచ్చిన తర్వాత తాను ఏం మాట్లాడినా పార్లమెంట్‌లోనేనని అన్నారు" అని కీలక విషయాలను ప్రస్తావించారు. దౌలత్ తన పుస్తకంలో వెల్లడించిన అంశాలపై నేషనల్ కాన్ఫరెన్స్ తీవ్రంగా స్పందించింది.

### దౌలత్ చెప్పినవి నిజాలే..

తన పుస్తకాన్ని సంచలనంగా మార్చేందుకు దౌలత్ చేస్తున్న ప్రయత్నమని నేషనల్ కాన్ఫరెన్స్ విమర్శించింది. అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడింది. మరోవైపు, జమ్ముకశ్మీర్‌లోని ప్రతిపక్షాలు ఫరూక్ అబ్దుల్లాపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాయి. దౌలత్ చెప్పిన విషయాలన్నీ వాస్తవాలేనని.. మాజీ సీఎంకు

## లబ్దిదారులకు మంత్రి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ





నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 16 :
బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం భీమ్ గల్ పట్టణంలోని సహస్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కులు పంపిణీ చేశారు. ఆయా మండలాలకు చెందిన 867 మందికి ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల విలువ చేసే చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి జూపల్లి ప్రస్తావిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటి ద్వారా లబ్ధి పొందేలా చూడాలని అధికారులకు సూచించారు. కాగా, ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని, యోగా, వ్యాయామానికి తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయిస్తూ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని మంత్రి జూపల్లి హితవు పలికారు. అనవసర ఆడంబరాలకు పోయి వేడుకల పేరుతో కష్టార్జితాన్ని వృధా చేసుకోకూడని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ బడులలో పిల్లలను చదివిస్తూ డబ్బులను ఆదా చేసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నరు

# సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మంత్రి జూపల్లి

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఏప్రిల్ 16 :
ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు లక్కారం తవ్వన్న, ఆయన ఉమ్మడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ అడిగారు. ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, మీ లాంటి ఉమ్మడి కుటుంబాలను చూడటం, మీతో కలిసి భోజనం సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి కుటుంబాల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని, ఎన్నో సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. పేద, సామాన్య ప్రజల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్





కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ అహ్మద్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం శ్రీకాంత్ రెడ్డి, ఇతర, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# బంధం బలంగా ఉండాలంటే..
# ఒంటరితనం రావద్దు



## రష్మిక హాట్ కామెంట్స్

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

### డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను
# మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్



డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ– గతేడాది ఓ నివేదిక స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో నటి

# క్రేజీ కాంబో.. థియేటర్స్ బద్దలే..!
## 45 మూవీ టీజర్ చూశారా.?




శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "45". ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్ బ్యానర్ పై శ్రీమతి. ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అర్జున్ జన్యా "45" సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కిన ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనిర్మాత ఎం.రమేష్ రెడ్డి మాట్లాడుతూ – మా 45 మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాను మేమంతా ఇష్టపడి, కష్టపడి చేశాం. మీ సపోర్ట్ మా మూవీకి కావాలి. ఇలాంటి కాన్సెప్ట్ సినిమా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇప్పటిదాకా రాలేదని చెప్పగలను. ఇప్పుడున్న సామాజిక పరిస్థితులకు 45 లాంటి మూవీ కావాలి. సనాతన ధర్మం గురించి ఈ చిత్రంలో అంశాలుంటాయి. ప్రేక్షకులకు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ తో 45 మూవీ ఆకట్టుకుంటుంది. ట్రైలర్ లాంచ్ లో మా మూవీ గురించి మరింత వివరంగా మాట్లాడుతాను. అన్నారు.దర్శకుడు అర్జున్ జన్యా మాట్లాడుతూ – 45 మూవీని శివరాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టితో చేయడం సంతోషంగా ఉంది. శివరాజ్ కుమార్ గారికి కథ చెప్పినప్పుడు ఈ సినిమాకు నువ్వే డైరెక్షన్ చేయి అని ఎంకరేజ్ చేశారు. ఆయన మాటతోనే ఈ సినిమాకు దర్శకత్వం చేసే కాన్ఫిడెన్స్ వచ్చింది. శివరాజ్ కుమార్ గారు ఈ సినిమాలో ఒక కొత్త తరహా పాత్రలో కనిపిస్తారు. ఆయనకు ఆరోగ్యం బాగా లేకున్నా, ఎంతో సపోర్ట్ చేసి సినిమాలో నటించారు. ఉపేంద్ర గారిని ఎలాంటి పాత్రలోనైనా డైరెక్టర్స్ చూపించగలరు. ఆయన దర్శకులకే దర్శకుడు. 45 మూవీని మూవీని ముందుగా సీజీ, డైలాగ్స్, బీజీఎంతో సహా విజువలైజ్ చేసి, ఆ తర్వాత షూటింగ్ చేశాం. ఈ పద్ధతి వల్ల ఒక్క సీన్ కూడా వేస్టేజ్ ఉండదు , ప్రొడ్యూసర్స్ కు బడ్జెట్ ఆదా అవుతుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప దర్శకులు ఉన్నారు. వారు కూడా ఇలాంటి ప్రయత్నం చేస్తారని కోరుకుంటున్నా. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో స్క్రీన్ ప్లే పరంగా కొత్తదనంతో ఉండే చిత్రమిది. అన్నారు.

### అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా
## ఓదెల-2పై శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్



'ఓదెల 2' టీ–జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు. హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, –ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు. ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.

# హరిహరవీరమల్లు
# పవన్ యాక్షన్ సీన్స్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు– ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ–వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి

# ఏడాది చివరలో స్పిరిట్ సెట్స్‌లోకి ప్రభాస్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ ఏడాది చివరిలో 'స్పిరిట్' సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి మరో అప్‌డేట్ వచ్చింది. ప్రభాస్ ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాతే సందీప్ రెడ్డి స్పిరిట్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది. స్పిరిట్ షూటింగ్ మొత్తం 120 రోజులకు పైగా జరగనుందని, అందులో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని సమాచారం. ఈ సినిమా కోసం ప్రభాస్ జిమ్‌లో తీవ్రంగా వర్కవుట్ చేస్తూ కొత్త లుక్‌ను సిద్ధం చేస్తున్నారట. ఇప్పటివరకూ చూడని ప్రత్యేకమైన లుక్‌లో ఆయన ఈ చిత్రంలో కనిపించనున్నట్లు– తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తాజాగా అమెరికాలో జరిగిన ఓ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఏ వార్త అయినా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని వార్తలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. ఈ షెడ్యూల్‌లో 90 రోజులకు పైగా ప్రభాస్ పాల్గొననున్నారని టాక్. తన లుక్ కోసం జిమ్‌లో వర్క్‌వుట్ చేయనున్నారట. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ చూడని లుక్‌లో కనిపించనున్నట్లు– సమాచారం. తాజాగా యూఎస్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సందీప్ వంగా మాట్లాడుతూ దీని షూటింగ్ అప్‌డేట్ పంచుకున్నారు. చిత్రీకరణ కోసం మెక్సికోలోని కొన్ని ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు– తెలిపారు. సందీప్ వంగాకు సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. ఈ డైరెక్టర్ రామ్‌చరణ్‌తో ఓ సినిమా చేయనున్నట్లు– తెలుస్తోంది. రామ్ చరణ్ 'పెద్ది' పూర్తయిన తర్వాత ఈ సినిమా ప్రారంభించ నున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన కోసం చరణ్ అభిమానులు ఎదురుచూస్తున్నారు.